
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | శనివారం 19 ఏప్రిల్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# నవ్యాంధ్ర రూప శిల్పి సీఎం చంద్రబాబు

## సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి దుర్గేష్



**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 19):**

45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం అత్యంత స్ఫూర్తిదాయకమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పదిహేనేళ్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా పనిచేయడం రాష్ట్ర చరిత్రలో ఎప్పటికీ రికార్డే అని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన చంద్రబాబు నాయుడు సాధించిన విజయాల్ని తరచి చూస్తే వాటి వెనుక ఎన్నో త్యాగాలు, అవిశ్రాంత కషి, క్రమశిక్షణ కనిపిస్తాయి.అవి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.అభివద్ధిని, సంక్షేమాన్ని సమతూకం చేసుకుంటూ పరిపాలనను పరుగులు పెట్టించారు. పెట్టిస్తూనే ఉన్నారు అని పేర్కొన్నారు. సంక్షోభం నుంచి అవకాశాలు సష్టించుకోవాలన్నది చంద్రబాబునాయుడు తరచూ చెప్పే మాట.. చెప్పడమే కాదు దాన్ని ఆయన ఆచరణలో చూపించిన గొప్ప వ్యక్తి అన్నారు. అపార పరిపాలనా అనుభవం, దార్శనికత ఉన్న చంద్రబాబు నాయుడు నేతత్వంలో నవ్యాంధ్ర అభివద్ధి జరిగి తీరుతుందన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు నాయుడు అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. కిందపడిన ప్రతిసారీ అంతే ఉత్సాహంతో పోరాటం ప్రారంభించి మళ్లీ గెలిచి చూపించారు.. అది ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రజలకు కొత్త తరహా పాలనను పరిచయం చేశారు. శ్రమదానం, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, పచ్చదనం%-%పరిశుభ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రాసంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు, వాట్సాప్ గవర్నెన్స్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన స్థాపించిన స్వయం సహాయక సంఘాలు గ్రామీణ పేద మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. డ్వాక్రా సంఘాల విజయ గాథలు తెలుసుకోవడానికి దేశ, విదేశీ ప్రముఖులు రాష్ట్రాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన మహిళా ఆర్థిక స్వావలంబన గురించి బ్రిటన్ పార్లమెంటులో ప్రత్యేకంగా ప్రస్తావించారని గుర్తుచేశారు. దివంగత ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెబితే వారిలోని ఆత్మవిశ్వాసాన్ని, ప్రతిభా పాటవాల్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన నాయకుడిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. గతంలో సీఎం చంద్రబాబు నాయుడు సినిమాటోగ్రఫీకి మంత్రిగా పని చేస్తే అదే శాఖకు తాను ప్రస్తుతం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం సంతోషంగా ఉందన్నారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి దేశ రాజకీయాల్లో కీలక - మిగతా 2లో

# ఏపీలో 3 శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్



## క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు
## 65 క్రీడలకు రిజర్వేషన్ వర్తింపు
## జీవో జారీ చేసినందుకు సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు
## శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

(అంకుశం, విజయవాడ, ఏప్రిల్ 19): క్రీడాకారుల ప్రయోజనాలపై ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక దష్టి సారిస్తున్నారని, స్పోర్ట్స్ రిజర్వేషన్‌ను 2శాతం నుంచి 3శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయడమే దీనికి నిదర్శనమని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన స్పోర్ట్స్ రిజర్వేషన్ 3శాతం అమలుకు జీఓ జారీ చేసి మరోసారి క్రీడల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని సీఎం నిరూపించుకున్నారని వివరించారు. ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలతో క్రీడాకారులకు గతం కంటే మెరుగైన అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. స్పోర్ట్స్ కోటా 3శాతం అమలుతో ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీశాఖలతోసహా యూనిఫామ్ సర్వీసులన్నిటిలోనూ పోటీ పరీక్షలు అవసరం లేకుండానే క్రీడాకారులకు నేరుగా నియామక అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. గతంలో 29 క్రీడలకు మాత్రమే స్పోర్ట్స్ రిజర్వేషన్ వర్తించేదని, 3శాతం అమలుతో 65 క్రీడలకు రిజర్వేషన్ వర్తిస్తుందని తెలిపారు. ముఖ్యంగా గతంలో నోటిఫికేషన్ విడుదల చేసిన 10 సంవత్సరాల్లోపు మాత్రమే క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కాలపరిమితి ఉండేదని, ప్రస్తుతం విడుదలైన మార్గదర్శకాలతో స్పోర్ట్స్ రిజర్వేషన్‌కు కాలపరిమితి - మిగతా 2లో


# రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ లేదు

## ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదు
## పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు




ఇటీవల మన రాష్ట్రములో అకస్మాతుగా అధిక సంఖ్యలో కోళ్ళ మరణాలకు సంబంధించిన నమూనాలను సేకరించి భోపాల్లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ అనిమల్ డిసీజెస్ (జాతీయ అత్యున్నత భద్రతా జంతు వ్యాధుల సంస్థ)కు ఫలితాల కొరకు పంపించడం - మిగతా 2లో

## కేంద్రీయ విచారణ కార్యాలయం పునర్వ్యవస్థీకరణపై టీటీడీ శ్యామల రావు ఈవో సమీక్ష



**అంకుశం ప్రతినిధి తిరుమల ఏప్రిల్ 19**

తిరుమలలో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా కేంద్రీయ విచారణ కార్యాలయంలో మెరుగైన వసతులు కల్పించేందుకు టీటీడీ ఈవో జె.శ్యామల రావు అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి శనివారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో కేంద్రీయ విచారణ కార్యాలయం పునర్వ్యవస్థీకరణపై సమీక్ష నిర్వహించారు. తిరుమలలోని కేంద్రీయ విచారణ కార్యాలయం భక్తులకు వసతి, దర్శన టికెట్లు, ఇతర అవసరమైన సేవలను అందించే ప్రధాన కేంద్రంగా పనిచేస్తుంది. అయితే గత కొంత కాలంగా, ముఖ్యంగా రద్దీ సమయంలో సీఆర్వోకు అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. ఈ భవనాన్ని చాలా దశాబ్దాల క్రితం - మిగతా 2లో

# విశాఖ మేయర్ పీఠంపై నెగ్గిన కూటమి నేతల పన్నాగం

## వైఎస్సార్‌సీపీ మేయర్‌పై ఎన్డీయే కూటమి అవిశ్వాస తీర్మానం
## 74 మంది కూటమి నేతలు హాజరై అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు
## రేపు కూటమి మేయర్ అభ్యర్థిని ప్రకటిస్తామని నేతల వెల్లడి

**(అంకుశం, విశాఖపట్నం, ఏప్రిల్ 19):**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని ప్రిసెడింగ్ అధికారి అవిశ్వాస తీర్మానం పై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదించారు అని జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద మొట్టమొదటిగా అధికారికంగా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు గారితో కలిసి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్ గారు మీడియాకు తెలియజేశారు.74 మంది కూటమి నేతలు హాజరై అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటేశారు అని న్యాయం ధర్మం గెలిచాయి అన్నారు.నాలుగేళ్లు కాలం పాటు నగరంలో అభివద్ధి కుంటుపడిందని ఈరోజు మేయర్ పీఠం మీద కూటమి అభ్యర్థి విజయంతో విశాఖ నగరవాసుల ఆకాంక్షలు నెరవేరాయి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారికంగా కూటమి అభ్యర్థిని ప్రకటిస్తామని తెలియజేశారు.కూటమి పాలనలో విశాఖ నగరం ను మరింత అభివద్ధి చేసి చూపిస్తాం అన్నారు.జీవీఎంసీలో అవిశ్వాసం నెగ్గి నగరాభివద్ధి పాటుపడేందుకు కృషి చేసి ప్రతి కార్పొరేటర్లు కు అభినందనలు తెలియజేశారు.ఏకతాటిపై నిలిచి అవిశ్వాస తీర్మానాన్ని గెలిపించిన కూటమి ప్రజా ప్రతినిధులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. - మిగతా 2లో



# విజయసాయి మాటలు నమ్మొద్దు

**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి తాజాగా ఓ ఆడియో సందేశం వెలువరించారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తనపై చేసిన ఆరోపణల పట్ల ఆయన ఈ ఆడియో క్లిప్పింగ్ ద్వారా బదులిచ్చారు. ఏపీ లిక్కర్ స్కాంను దర్యాప్తు చేస్తున్న సిట్ వరుస నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో, రాజ్ కసిరెడ్డి అజ్ఞాతం నుంచి ఆడియో సందేశం పంపడం ప్రాధాన్యత సంతరించుకుంది. విజయసాయి చెప్పే మాటలు నమ్మొద్దంటూ మీడియాకు రాజ్ కసిరెడ్డి ఆడియో విడుదల చేశారు. త్వరలోనే విజయసాయి బండారం బయటపెడతానన్నారు. పోలీసుల విచారణకు సహకరిస్తానని తెలిపారు. న్యాయపరమైన ప్రక్రియ పూర్తి అయిన తర్వాత పోలీసులకు సహకరిస్తానని పేర్కొన్నారు. కొద్దిరోజులుగా తనపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు.

"సిట్ నోటీసులపై హైకోర్టును ఆశ్రయించా. మార్చిలో సిట్ అధికారులు మా ఇంటికి వచ్చారు. నేను లేనప్పుడు మా అమ్మకు నోటీసులు ఇచ్చారు. సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశా. న్యాయపరమైన రక్షణ తర్వాత విచారణకు హాజరవుతా. సాక్షిగా పిలిచి అరెస్ట్ చేసే అవకాశం ఉందని లాయర్లు చెప్పారు. అందుకోసమే న్యాయస్థానాన్ని ఆశ్రయించాను" అని రాజ్ కసిరెడ్డి తెలిపారు.



ఆడియో క్లిప్పింగ్ లో రాజ్ కసిరెడ్డి ఏమన్నారంటే... "లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి సిట్ అధికారులు నాకు రెండు సార్లు నోటీసులు పంపారు. నాపై వచ్చిన ఆరోపణల పట్ల నేను న్యాయపరంగా పోరాటం చేస్తున్నా. సిట్ నోటీసులపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాను. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. న్యాయపరమైన రక్షణ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించాను. ముందస్తు బెయిల్ కోసం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాను. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నా. మద్యం కుంభకోణంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నాపై విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణల్లో నిజం లేదు. న్యాయపోరాటం ముగిశాక మీడియాను పిలిచి విజయసాయిరెడ్డి చరిత్ర మొత్తం చెబుతా" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కసిరెడ్డి... విజయసాయిని 'బట్టేబాజ్ మనిషి' అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఒకవైపు వాదనలు విని మీడియాలో వార్తలు ప్రసారం చేయొద్దని, తన వాదన కూడా వినాలని, త్వరలోనే మీడియా ముందుకు వచ్చి విజయసాయి వ్యవహారంతో సహా అన్ని విషయాలు చెబుతానని వెల్లడించారు. కాగా, సిట్ నోటీసులకు తాను స్పందించానని రాజ్ కసిరెడ్డి వెల్లడించారు. నోటీసులపై తన న్యాయవాదులను సంప్రదించగా, సిట్ మిమ్మల్ని సాక్షిగా పేర్కొంటోందని, అయితే అరెస్ట్ చేసే అవకాశముందని వారు చెప్పారని వివరించారు. తనకు సిట్ రెండుసార్లు నోటీసులు ఇచ్చిందని కసిరెడ్డి ఆడియోలో అంగీకరించారు. మొదటి నోటీసు తాను లేని సమయంలో తన తల్లికి ఇచ్చారని, రెండో నోటీసు మెయిల్ ద్వారా పంపి మరుసటి రోజే విచారణకు రమ్మన్నారని తెలిపారు. విచారణకు సహకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అయితే తనను ఎందుకు విచారణకు పిలుస్తున్నారో స్పష్టం చేయాలని సిట్ ను కోరినట్లు తెలిపారు.

# యాక్టివ్ పాలిటిక్స్‌లోకి విజయసాయి

**నెల్లూరు :** రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్వయంగా ప్రకటించి వైసీపీకి రాజీనామా చేసిన ఆపార్టీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయ పునరాగమనంపై ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్న విజయసాయిరెడ్డి ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్నారు.అయితే విజయసాయిరెడ్డి ఇన్నాళ్లూ పొలిటికల్ కెరియర్ పై ఆడిన దోబూచులాటకు అతి త్వరలోనే ఎండ్ కార్డ్ పడే అవకాశం ఉంది. సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 22వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తారు. వచ్చే మే నెల 9న ఎన్నిక నిర్వహిస్తారు. విజయసాయిరెడ్డి..రాజ్యసభ సస్పెన్స్ ఎపిసోడ్ విషయంలో ఓ స్పష్టత రానుంది. ఎందుకంటే వైసీపీకి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన తర్వాత తాను వ్యవసాయం చేసుకుంటానని సాయిరెడ్డి చెప్పినా బీజేపీ నుంచి ఆయన కచ్చితంగా రాజ్యసభకు వెళ్తారనే టాక్ రాజకీయవర్గాల్లో తెగ జరుగుతోంది. ఇటీవల కొద్ది రోజుల క్రితం మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా ఇదే తరహాలో కామెంట్ చేయడంతో మరింత ఆసక్తికరంగా మారింది.ఈ విషయమై ఇప్పటి వరకు బీజేపీ మాత్రం ఎలాంటి ప్రకటనగానీ..మాటగానీ మాట్లాడలేదు. కానీ కమలం పార్టీలో కూడా ఇవే తరహా గుసగుసలు, చర్చలు తెగ వినిపిస్తున్నాయంట. దీంతో సాయిరెడ్డి రాజ్యసభకు వెళ్లడం ఖాయమనే టాకే చాలా మందిలో వ్యక్తమవుతోందట. వాస్తవానికి వైసీపీకి రాజీనామా చేసిన సమయంలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరతారని ప్రచారం జరిగింది. కానీ, ఆయన అప్పట్లో ఆ ప్రచారాన్ని ఖండించారు.దక్షిణ భారతదేశంలో బలపడాలని చూస్తున్న బీజేపీ.. ఏపీలో వీలైనంత ఎక్కువ మందిని సమీకరించుకోవాలని ప్లాన్ చేస్తోందన్న టాక్ నడుస్తోంది. దీంతో విజయసాయిరెడ్డిని బీజేపీలో చేర్చుకుని ఆయన రాజీనామా చేసిన స్థానం నుంచే మళ్లీ రాజ్యసభకు పంపాలని కమలం పార్టీ ప్లాన్ చేస్తోందన్న టాక్ రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. ఆయనను బీజేపీలో



చేర్చుకుని ఏపీలో వైసీపీ అసమ్మతి నేతలను పార్టీలోకి లాగాలని బీజేపీ ప్లాన్ చేస్తోందట.అంతేకాదు..ఈ ప్రాంతంలో పలుకుబడి ఉన్న నేతలను పార్టీలో చేర్చుకుని వచ్చే ఎన్నికల నాటికి ప్రధాన పోటీదారుగా అవతరించాలని కమలం పార్టీ ప్రణాళికలు రచిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే టీడీపీని, జనసేనను విపరీతంగా విమర్శించిన సాయిరెడ్డికి రాజ్యసభ టిక్కెట్ ఇస్తామని బీజేపీ చెబితే దానికి కూటమి అధినేత అయిన చంద్రబాబు ఒప్పుకుంటారా లేదా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ ఓకే చెప్తే బీజేపీ తరపున విజయసాయిరెడ్డి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.వైసీపీలో ఉండగా, విజయసాయిరెడ్డిపై అనేక ఆరోపణలు వచ్చాయి. వాటిపై ఓ పక్క సిట్..మరో పక్క సీఐడి విచారణ కొనసాగుతోంది. లిక్కర్ స్కాంలో తనకు సంబంధం లేదని, ఆ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా వైసీపీ నేత కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ అప్పట్లోనే పెద్ద బాంబు పేల్చారు విజయసాయిరెడ్డి. ఇలా వైసీపీ నేతలను ఇరికించేలా ప్రకటనలు చేయడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉందని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు.గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న కుంభకోణాలపై తాను సహకరిస్తానని కూటమి ప్రభుత్వానికి సంకేతాలివ్వడం..ఇవన్నీ తాను బీజేపీలో చేరేందుకు చేస్తున్న వ్యూహాల్లో భాగమే అన్న చర్చ నడుస్తోంది. అయితే ఈనెల 17న మరోసారి సిట్ ముందు విచారణకు హాజరుకాబోతున్న విజయసాయిరెడ్డి విచారణ తర్వాత ఆరోజు ఏ బాంబు పేల్చుతారో అన్న ఉత్కంఠ కూడా ఉంది. మొత్తానికి విజయసాయిరెడ్డి యూటర్న్ తీసుకొని యాక్టీవ్ పాలిటిక్స్ లోకి వస్తారా లేదా అన్నది కొద్దిరోజుల్లోనే తేలిపోనుందనే టాక్ ఏపీ రాజకీయాల్లో నడుస్తోంది.

# మళ్లీ నెల్లూరుకు అనిల్

**నెల్లూరు :** మాజీ మంత్రి అనిల్ కుమార్ మరోసారి నెల్లూరు రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తుంది. నెల్లూరు పట్టణ నియోజకవర్గం నుంచి రెండు సార్లు గెలిచిన అనిల్ కుమార్ ను 2024 ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ నరసరావుపేట ఎంపీగా పంపారు. అప్పట్లో ఎంపీతో పాటు స్థానిక నేతలతో అనిల్ కుమార్ యాదవ్ కు పొసగకపోవడంతో ఆయనను పార్లమెంటుకు పంపాలన్న ఉద్దేశ్యంతో నరసరావుపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా జగన్ నిలబెట్టారు. అయితే గత ఎన్నికల్లో కేవలం మూడు పార్లమెంటు స్థానాల్లోనే గెలవడం, అనిల్ కుమార్ యాదవ్ కూడా ఓటమి పాలు కావడంతో కొన్నాళ్ల నుంచి ఆయన మౌనంగా ఉంటున్నారు. అయితే గత కొద్ది రోజుల నుంచి ఆయన తిరిగి నెల్లూరు రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తుంది. వరసగా కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ తో సమావేశమయిన తర్వాత ఆయనకు క్లారిటీ వచ్చినట్లుంది. అందుకే తిరిగి ఆయన నెల్లూరు జిల్లా పాలిటిక్స్ లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. నెల్లూరు జిల్లాలోనే ఎక్కువగా తిరుగుతూ పార్టీ క్యాడర్ ను తిరిగి ఉత్తేజం చేసే ప్రయత్నం అనిల్ కుమార్ యాదవ్ చేస్తున్నారు. 2024 ఎన్నికల ముందు వరకూ నెల్లూరు జిల్లా వైసీపీకి కంచుకోటగా ఉండేది. కానీ 2024 ఎన్నికల్లో పూర్తిగా ఫ్యాన్ పార్టీ పట్టు కోల్పోయింది. గెలిచే స్థానాల్లో కూడా ఓటమి పాలయింది. ఈ నేపథ్యంలో అనిల్ కుమార్ యాదవ్ ను తిరిగి నెల్లూరు జిల్లాకు పంపాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన మాటలను, ఆహార్యం చూస్తుంటే అర్థమవుతుంది. నెల్లూరు జిల్లా అనిల్ కుమార్ సొంత ప్రాంతం కావడంతో పాటు బీసీ సామాజికవర్గానికి చెందిన నేత కావడంతో అనిల్ ను తిరిగి జిల్లానుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని




తెలిసింది. ఈ మేరకు జగన్ స్పష్టమైన హామీ ఇవ్వడంతో నెల్లూరు జిల్లాలో తిరిగి పట్టు నిలుపుకునేందుకు అనిల్ కుమార్ యాదవ్ ప్రయత్నిస్తున్నారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉండగా, అధికారంలో ఉండగా ఫైర్ బ్రాండ్ గా ముద్ర పడిన అనిల్ సేవలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే వినియోగించుకోవాలని డిసైడ్ అయినట్లు తెలిసింది.అయితే మరొక ప్రచారం కూడా విస్తృతంగా జరుగుతుంది. అనిల్ కుమార్ యాదవ్ వెంకటగిరి వైపు పడిందని పెద్దయెత్తున సోషల్ మీడియాలో క్యాంపెయిన్ జరుగుతుంది. అయితే వెంకటగిరిలో ఇప్పటికే ముఖ్యమైన నేత నేదురుమిల్లి రామ్ కుమార్ రెడ్డి ఉండటంతో ఆయనను తప్పించి అనిల్ కుమార్ యాదవ్ ను పంపుతారని అనుకోలేం. ఆయనకు తిరిగి నెల్లూరు టౌన్ నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు కనపడుతుంది. అనిల్ కూడా తనకు పట్టున్న నెల్లూరు పట్టణం నుంచి తిరిగి పోటీ చేయాలన్న పట్టుదలతో ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం నెల్లూరు సిటీ,రురల్ కో ఆర్డినేటర్ గా అనిల్ కుమార్ యాదవ్ కొనసాగుతున్నారు. మొత్తం మీద వైసీపీ ఫైర్ బ్రాండ్ మళ్లీ యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తుంది.

## నవ్యాంధ్ర రూప శిల్పి సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

పాత్ర పోషించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెట్టి, రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బహత్తర బాధ్యత చేపట్టడం, తీవ్ర నిరాశా నిస్పహల్లో కూరుకుపోయిన యువతకు మళ్లీ భరోసా ఇచ్చి ఉపాధి కల్పనకు బాటలు వేయడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిచేయడం, పెట్టుబడిదారుల్లో మళ్లీ విశ్వాసాన్ని పాదుకొల్పి పరిశ్రమల్ని తేవడం వంటి కీలక బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ లేదు

-మొదటిపేజీ తరువాయి

జరిగినది. ఆఫలితాలలో బర్డ్ ఫ్లూ వైరస్ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, తదితర ప్రాంతాలలో రెడ్ జోన్లుగా ప్రకటించి వ్యాధి నియంత్రణా చర్యలు చేపట్టడం జరిగింది. తదుపరి ఆ పరిసర ప్రాంతాలతోపాటు పల్నాడు జిల్లాలో కూడా కోళ్ళ నమూనాలను నీటి నమూనాలను, పర్యావరణ నమూనాలను సేకరించి, భోపాల్లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ అనిమల్ డిసీజెస్ కు ఫలితాల కొరకు పంపించడం జరిగినది, ఇందుకు గాను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ అనిమల్ డిసీజెస్, భోపాల్ వారు ఏప్రిల్ %-% 2025లో విడుదల చేసిన ప్రయోగశాల ఫలితాల ప్రకారం, సేకరించిన నమూనాల్లో బర్డ్ ఫ్లూ వైరస్ కనిపించలేదని శాస్త్రీయంగా నిర్ధారించడం జరిగినదని రాష్ట్ర పశుసంవర్ధక శాఖామాత్యులు, కింజరాపు అచ్చెంనాయుడు ఒక ప్రకటనలో తెలియజేసారు. కావున రాష్ట్రంలోని ప్రజలందరూ, నిర్భయంగా పశూత్పత్తులైన పాలు, మాంసం మరియు గ్రుడ్లను ఉడికించి ఆహారంగా తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోగలరని కోరారు.

## విశాఖ మేయర్ పీఠంపై నెగ్గిన కూటమి నేతల పన్నాగం

-మొదటిపేజీ తరువాయి

**చక్రం తిప్పిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు**

విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయం సాధించడంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గారి పాత్ర కీలకమైంది. రాజకీయంగా పటిష్టమైన వ్యూహంతో, చివరి క్షణం వరకూ ఒత్తిడులు ఎదుర్కొంటూ మౌలికంగా చక్రం తిప్పిన నాయకుడిగా పల్లా గారు మేయర్ అవిశ్వాస తీర్మానంలో విజయం సాధించడంలో ప్రధాన భూమిక పోషించారు. పార్టీ అధిష్టానం సూచనలతో పాటు తన స్వంత రాజకీయ మేథా, నైపుణ్యాలతో పల్లా గారు కౌన్సిలర్ల మద్దతు సమీకరించడంలో అసాధారణంగా కషి చేశారు. విపక్షాల్లో అపరిశీలితంగా ఉన్న కౌన్సిలర్లను సైతం విశ్వసనీయంగా ఒప్పించి, ఓట్ల వేళ సమగ్ర సమీకరణం సాధించి విజయం దిశగా చక్రం తిప్పారు.

## ఏపీలో 3 శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్

-మొదటిపేజీ తరువాయి

లేదని స్పష్టం చేశారు.

ముఖ్యంగా 3శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్‌ను అమలు చేయడం వల్ల క్రీడాకారులకు ప్రభుత్వ కొలువుల్లో మెరుగైన అవకాశాలు లభించే అవకాశాలు పెరిగాయని వివరించారు. ఒలింపిక్స్, పారా ఒలింపిక్స్ పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ వచ్చిన వారికి గ్రూపు%-%1 పోస్టులు, బ్రాంజ్ మెడల్ వచ్చిన వారికి గ్రూపు%-%2 పోస్టులు వస్తాయని అన్నారు. ఏషియన్ పారా గేమ్స్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ వచ్చిన వారికి గ్రూపు%-%2 పోస్టులు, బ్రాంజ్ మెడల్ వచ్చినవారితోపాటు పోటీల్లో పాల్గొన్నవారికి గ్రూపు%-%3 పోస్టులు లభిస్తాయని తెలిపారు. అలాగే వరల్డ్‌కప్, వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నాలుగేళ్ల కంటే తక్కువగా జరిగిన వాటిలో పాల్గొనే వారికి గ్రూపు%-%3 పోస్టులు సైతం వస్తాయని పేర్కొన్నారు. నాలుగేళ్లకు ఒకసారి జరిగే ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించినవారికి గ్రూపు%-%3 పోస్టులు వస్తాయని తెలియజేశారు. రెండేళ్లకు ఒకసారి జరిగే నేషనల్ గేమ్స్‌లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించినవారికి గ్రూపు%-%3 పోస్టులు వస్తాయని స్పష్టం చేశారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా స్పోర్ట్స్ పాలసీని రూపొందించడంతోపాటు స్పోర్ట్స్ రిజర్వేషన్‌ను 3శాతానికి పెంచుతూ సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం పట్ల క్రీడాకారులందరూ సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని, క్రీడాకారుల తరుపున, శాప్ తరుపున సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని శాప్ ఛైర్మన్ రవినాయుడు వివరించారు.

## కేంద్రీయ విచారణ కార్యాలయం పునర్వ్యవస్థీకరణపై టీటీడీ శ్యామల రావు ఈవో సమీక్ష

-మొదటిపేజీ తరువాయి

నిర్మించడంతో రోజురోజుకీ పెరిగిపోతున్న భక్తుల సంఖ్యత తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు.

ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌కు చెందిన ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్ డాక్టర్ జి.కార్తీక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపొందించి సమగ్ర పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను టీటీడీ అధికారులకు వివరించారు.

ఈ ప్రజెంటేషన్‌లో భక్తుల రాకపోకలను సులభతరం చేయడం, స్థల వినియోగాన్ని సమర్ధవంతంగా చేసుకోవడం, సిఆర్వో, పీఏసీ-1 ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై లోతైన అధ్యయనం చేసి పలు ప్రతిపాదనలను వెల్లడించారు.

ఈ పునర్వ్యవస్థీకరణ ప్రణాళిక తిరుమల ఏడుకొండల ఆధ్యాత్మిక మహత్యాన్ని, పర్యావరణానికి అనుగుణమైన నగర ప్రణాళికా సూత్రాలను సమన్వయం చేస్తూ రూపొందించబడింది.

ఈ సందర్భంగా ఈఓ శ్యామలరావు మాట్లాడుతూ ప్రత్యేక క్యూ లైన్లు, భక్తులు వేచి ఉండే ప్రాంతాలు, ప్రస్తుత భవనాల పునరుద్ధరణ వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఈ ప్రణాళిక టీటీడీ దీర్ఘకాలిక మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా కూడా ఉండాలని సూచించారు.

ప్రస్తుత రద్దీ పరిస్థితులను చక్కదిద్దడం , కొన్ని దశాబ్దాలుగా ఉన్న భవనాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, అలాగే వచ్చే కొన్ని దశాబ్దాల అవసరాలను దృష్టిలో ఉంచుకోవడం ఈ ప్రణాళిక యొక్క ముఖ్య ఉద్దేశమని ఈఓ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో టీటీడీ చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ, టీటీడీ పట్టణ ప్రణాళిక- డిజైన్ నిపుణులు రాముడు, తిరుమల ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, వీ జీవోలు రాంకుమార్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లిలో తమ్ముళ్ల డిష్యూం.. డిష్యూం

**తిరుపతి :** అన్నమయ్య జిల్లా టీడీపీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. కొంతకాలంగా రెండువర్గాల మధ్య నివురుకప్పిన నిప్పులా ఉన్న వర్గ విభేదాలు ఇప్పుడు రచ్చకెక్కడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి.జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఎదుటే ఢీ అంటే ఢీ అంటూ రెండువర్గాలకు చెందిన తెలుగు తమ్ముళ్లు ఘర్షణకు దిగారు. తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన టీడీపీ శ్రేణుల సమావేశానికి మంత్రి జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఓవైపు మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గీయులు, మరోవైపు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్ర రెడ్డి వర్గీయులు పోటాపోటీగా నినాదాలు చేశారట. అయితే రెండు వర్గాలకు ఎంతగా నచ్చజెప్పినప్పటికీ వారు వినకపోవడంతో మంత్రి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారంట. ఈ వివాదాన్ని టీడీపీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది.తంబళ్లపల్లి టీడీపీలో వర్గ విభేదాలు ఎందుకొచ్చాయి? సొంతపార్టీలోనే ఒకరంటే మరొకరికి పడని పరిస్థితి ఎందుకు వచ్చిందనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిగ్గా మారింది. ఈ వివాదం ఎందుకు మొదలైంది..? ఎక్కడ మొదలైందనేది ఓసారి చూస్తే ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో కొనసాగుతున్న అసెంబ్లీ నియోజకవర్గం తంబళ్లపల్లి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో 12 చోట్ల టిడిపి విజయం సాధించగా..పుంగనూరు, తంబళ్లపల్లి ఈ రెండు స్థానాలను మాత్రం కోల్పోయింది. పుంగనూరులో వైసీపీ నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజయం

# ఈ-వేస్ట్ సేకరణపై అవగాహన కలిగి ఉండాలి





- : స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ముందు వరుసలో నిలుద్దాం
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- : నగరంలో ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ

**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 19 :** ఈ-వేస్ట్ సేకరణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ముందు వరుసలో నిలుద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పిలుపునిచ్చారు. ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం నగరంలో పెద్ద ఎత్తు చేపట్టగా, ముందుగా నగరంలో స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, తదితరులు నివాళులర్పించి.. మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈవేస్ట్ సేకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అక్కడే మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకం బాగా పెరిగిందని.. అయితే అందులో మరమ్మతులు వచ్చిన వాటిని వృథాగా పడేస్తున్నారన్నారు. ఇలాంటి వస్తువుల్ని సేకరించి.. వాటిలో విలువైన పరికరాల్ని మళ్లీ ఉపయోగించేలా ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్టు తెలిపారు. దీనిపై ఎస్.ఎస్.జిలు, సచివాలయ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఫిబ్రవరి నెలలో 2వ స్థానంలో, మార్చి నెలలో 7వ స్థానంలో నిలిచామన్నారు. వచ్చే నెలలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పట్టణ ప్రాంతాల్లో కూడా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తామన్నారు.

- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఈ వేస్ట్ సేకరించాలన్న ఆలోచన గతంలో ఎవరికి రాలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో వినూత్నంగా ఆలోచించి.. 75 ఏళ్లలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... 25 ఏళ్ల యువకుడిలా ఆలోచిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ఆర్ఆర్ విధానంలో తీసుకెళుతున్నారన్నారు. రీసైకిల్, రీ ప్రాసెస్, రీ యూజ్ విధానాన్ని ఆయన చేపడుతున్నారన్నారు. దీనిపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

- ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి వినూత్నంగా ఆలోచించి ఈ వేస్ట్ సేకరణ చేపట్టారన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన అవసరమన్నారు. ప్రజల సహకారం ఉంటేనే స్వచ్ఛ అనంతను మనం చూడగలుగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, నగరపాలక సంస్థ కమిషనర్ బాలరాజు, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఆర్డీ, కార్పొరేటర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పెనుకొండ రూపురేఖలు మార్చేస్తా




- పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజారోగ్యం.
- త్వరలో మున్సిపాలిటీలో 103 కోట్ల రూపాయలతో ఇంటింటికి మంచినీటి సౌకర్యం
- ఎన్నికల ప్రచారంలో మాటిచ్చాం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం మంత్రి సవితమ్మ

**అంకుశం ప్రతినిధి పెనుకొండ: ఏప్రిల్ 19:** రాజకీయ ఉనికి కోసమే వైసిపి పార్టీ పోరాటాలు రాస్తారోకోలు చేస్తోందని మంత్రి సవితమ్మ అన్నారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన మంత్రి సవితమ్మ. మున్సిపాలిటీ లోని ఉప్పరవాడలో 15 లక్షలు, బి టి ఆర్ కాలనీలో 15 లక్షల రూపాయల నిధులతో డ్రైనేజ్ కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ గారు మీడియా తో మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎన్నికల హామీల లో భాగంగా ఒక్కొక్కటి నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రైల్వే స్టేషన్ కి వెళ్లే రోడ్డుకు 50 లక్షల రూపాయలు నిధులతో రోడ్డు పూర్తి చేసామని అదేవిధంగా వై జంక్షన్ వద్ద సెంట్రల్ లైటింగ్ పనులు కూడా పూర్తి చేశామని, కోనాపురం గ్రామానికి ఒక కోటి రూపాయలతో బీటీ రోడ్డు అదేవిధంగా 50 లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులు త్వరలో జరుగుతాయన్నారు. త్వరలో అన్నా కాంటీన్ ను 62 లక్షల రూపాయలతో భవనం నిర్మిస్తామన్నారు. మున్సిపాలిటీ లో 2 కోట్ల 10 లక్షల రూపాయలతో నారాయణమ్మ కాలనీ డ్రైనేజీ బీటిఆర్ కాలనీ డ్రైనేజీ మరియు దర్గాపేట డ్రైనేజీ లకు ప్రతిపాదనలు పంపామని త్వరలో ప్రతిపాదనలు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు.గత 5 సంవత్సరాల్లో చేయని అభివృద్ధి మేము 10 నెలల లోనే చేసి చూపిస్తున్నాం. గత వైసిపి ప్రభుత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధి గాలికి వదిలేసారని తెలిపారు. ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. త్వరలో మున్సిపాలిటీలో ఇంటింటికి డస్ట్ బిన్ లు కూడా పంపిణీ చేస్తామన్నారు.త్వరలో అర్హులైన నిరుపేదలందరికి హౌసింగ్ ఇస్తామన్నారు.రాష్ట్రంలో రాజకీయ ఉనికి కోసమే వైసిపి పార్టీ రాస్తా రోకోలు ధర్నాలు చేస్తున్నారని ప్రజల సమస్యలు కోసం కాదన్నారు.గత ప్రభుత్వం లో 5 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి,కూటమి ప్రభుత్వం లో 10 నెలల్లో జరిగిన అభివృద్ధి చర్చకోసం సిద్ధమని మంత్రి సవితమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ


చెత్తను రోడ్లపై వేయవద్దని దుకాణాదారులకు హితవు పలికిన జిల్లా ప్రత్యేక అధికారి
మనమిత్ర వాట్సాప్ గ్రూప్ సేవలను పరిశీలించిన
జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ




**అంకుశం ప్రతినిధి పెనుకొండఏప్రిల్ 19:** గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగాస్వర్ణాంధ్ర"-2047 సంకల్పంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా స్వచ్ఛంద్రా-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది శ్రీ సత్య సాయి జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ పేర్కొన్నారు. శనివారం జిల్లాలో ఒక్కరోజు పర్యటనలో భాగంగా గోరంట్ల పట్టణంలో చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించారు.పంచాయితీల్లో ఇంటింటికీ వెళ్లి సేకరించిన చెత్త ను తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మీ కంపోస్ట్ వృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంత మేర డిస్పోజిల్ చేసింది, ఎన్ని కేజిల వరకు సేకరించిన వివరాలపై ఆరా తీశారు. చెత్తను రోడ్లపై వేయవద్దని దుకాణాదారులకు హితవు పలికిన జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ గోరంట్ల మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో మూడవ వార్డులో రాజశేఖర్ రెడ్డి దుకాణదారుడు నందు ప్రభుత్వ వాట్సాప్ నెంబర్ అయినా 952300009 కి వారితోనే Hi అని మెసేజ్ పెట్టించి మన మిత్ర(వాట్సాప్ గవర్నెన్స్) నుండి 12 రకాల డిపార్ట్మెంట్ నుండి మొదటి విడత లో 161 పుట్టపర్తికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, ఆర్డీవో సువర్ణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా జ్యోతిరావ్ సినిమా విడుదల చేయాలి

ఇది మనువాద చర్యలకు అనుకూలంగా పని చేసినట్లే!
, డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.



**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 19:** భారత దేశ తొలి సామాజిక విప్లవ పితామహులు, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే జీవితము ఆధారంగా నిర్మించిన సినిమా విడుదలకు సినిమా సెన్సార్ బోర్డు చేస్తున్న అభ్యంతరాల వలన జరుగుతున్న చర్చలు వలన కేంద్ర ప్రభుత్వంకు నష్టం జరుగుతుంది అని ఆ నష్ట నివారణకు చర్యలు తీసుకొని వెంటనే సినిమా విడుదల చేసే విదంగా సెన్సార్ బోర్డు కు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (RPS )వ్యవస్థాపకులు, మరియు మహాత్మ పూలే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎందుకంటె ఆ మహానీయుల జీవితం ఆధునిక సమాజం కు తెలియాలి అంటే ఇప్పటి ప్రచార సాధనములో ప్రధాన మైన పాత్ర సినిమాదే. సెన్సార్ బోర్డు దేశంలో అనేక రకాల అస్లీలత తో కూడిన వాటికి, అండర్ వరల్డ్ డాన్ ల, మాఫియా లీడర్ల జీవితం తో కూడిన సినిమాలకు ఎలాంటి షరతులు లేకుండా విడుదల కోసం అనుమతులు ఇచ్చిన కేంద్ర సెన్సార్ బోర్డు వెంటనే అనుమతులు ఇవ్వాలని పోతుల నాగరాజు డిమాండ్ చేశారు

## లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ నూతన వాహనాల పూజా కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని



కనిగిరి ఏప్రిల్ 19 **అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ నూతన వాహనాల పూజా కార్యక్రమం మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ వడ్లమూడి నాగేంద్రబాబు, పువ్వాడి రాంబాబులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ అధినేతల వ్యాపార అభివృద్ధి దిగ్విజయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల బాబురావు, నాదెండ్ల మనీ, వేద పండితులు చిమట కార్తీక్ స్వామి పాల్గొన్నారు.

## ధర్మవరం బిసి లు అందరికీ కృతజ్ఞతలు తెలిపిన జయశ్రీ



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 19:** ధర్మవరం పోలా ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సదస్సు విజయవంతం అయిందని రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షురాలు శ్రీ మతి సంకారపు జయశ్రీ పేర్కొన్నారు. ఈ నియోజకవర్గం లో 70 శాతం బిసి లు ఉన్నారని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి వై. సత్య కుమార్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, రాష్ట్ర బిసి అధ్యక్షులు శంకర్ రావు, చిరంజీవి పట్టు చేనేత సంఘం గిర్రాజు రవి, రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్, పల్లెం కృష్ణ, ధర్మవరం పోలా ప్రభాకర్ లకు ఆమె తన కృతజ్ఞతలు తెలియజేసారు.

## వ్యవసాయ క్షేత్రంలో బిజీబిజీగా గడిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత

వెంకటాపురంలోని వ్యవసాయ క్షేత్రంలో పంట పొలాల సందర్శన




**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 19:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం రోజు తన వ్యవసాయ క్షేత్రంలో బిజీబిజీగా గడిపారు. నిత్యం రాజకీయాలు ప్రజాక్షేత్రంలో ఉండే సునీత శనివారం రామగిరి మండలం వెంకటాపురంలోని తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అక్కడ వరి, టమోటా, సీతాఫలం, నల్లనేరేడు వంటి పంటలను పరిశీలించారు. దిగుబడుల గురించి పంటల సంరక్షకులతో చర్చించారు. అనంతరం కూలీలతో మమేకమవుతూ... వారి కుటుంబ విషయాలను కూడా తెలుసుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో జరుగుతున్న నిర్మాణాలను కూడా ఆమె పరిశీలించారు. పంటల విషయంలో ఎమ్మెల్యే సునీత కొన్ని సూచనలు చేశారు. వేసవికాలం నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సూచించారు. వ్యవసాయంలో ఉన్నంత ఆనందం మరే వృత్తిలోనూ ఉండదని సునీత అభిప్రాయపడ్డారు. తనకు ఏమాత్రం ఖాళీ సమయం దొరికినా... వ్యవసాయ క్షేత్రంలోనే ఎక్కువ సమయం కేటాయిస్తానన్నారు....

## ప్రజా నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడే

సీఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్



**అంకుశం ప్రతినిధి విజయవాడ: ఏప్రిల్ 19:** దేశంలో ప్రజా నాయకుడు దార్శనికుడు, సంపద సృష్టికర్త, స్వర్ణాంధ్ర రథసారథి, విజన్ గల మహెూన్నత నాయకుడు, సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరే భావితరాలకు బంగారు భవిష్యత్తు అందిస్తారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఏప్రిల్ 20వ తేదీ ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా ఆయన కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఎంపి కేశినేని శివనాథ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

" తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ వన్ గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధన కోసం, పీ4 విధానంతో సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి పేదరిక నిర్మూలన చేయాలనే సంకల్పంతో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్దే ధ్యేయంగా అలుపెరగని కృషి చేస్తున్న నిత్య కృషివలుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. నిత్యం అనేక సవాళ్లను ఎదుర్కొంటూ రాష్ట్రాభివృద్ధికి, సమాజ సంక్షేమానికి 75 ఏళ్ల వయస్సులో యువకుడిలా నిరంతరం శ్రమిస్తున్నారు. గత ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వ్యవస్థలను, అప్పుల పాలైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అలాగే, ఐటీ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, యువతకు ఉద్యోగ అవకాశాల కోసం, పేదరిక నిర్మూలన కోసం రాత్రిపగలు శ్రమిస్తున్న మహెూన్నత నేత చంద్రబాబు. సంపన్న వర్గాలు పేదలకు సాయంచేసి, వారిని కూడా పైకి తీసుకువచ్చేందుకు పీ4 విధానాన్ని ప్రారంభించారు. ఈ విధానం ద్వారా పేదలకు చేయూత ఇచ్చేందుకు మార్గదర్శుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. అలాగే, బంగారు కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశాలు మెరుగవుతున్నాయి. ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు పై ఆ భగవంతుడి చల్లని దీవెనలు, ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రసాదించాలి" అంటూ ఎంపి కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# చంద్రబాబుకు సరిలేరు.. ఇంకెవ్వరు

**సిబిఎన్ కామన్ డిపి పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అర్బన్ టీడీపీ కార్యాలయంలో మొదలైన చంద్రన్న జన్మదిన వేడుకల సంబరం**



**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 19:** ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ దేశంలో సరివచ్చే వారు ఇంకెవ్వరు లేరని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో టిడిపి వాల్మీకి సాధికారత స్టేట్ డైరెక్టర్ మణి రవి ఆధ్వర్యంలో సిబిఎన్ కామన్ డిపి పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే దగ్గుపాటి టిడిపి నాయకులతో కలిసి ఈ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ టీడీపీ కార్యాలయంలో సీబీఎన్ జన్మదిన వేడుకల సంబరం ప్రారంభమైనట్టు కనిపించింది. అనంతరం ఈ డీపీని ఎమ్మెల్యే దగ్గుపాటి పరిశీలించారు. 75 ఏళ్ల తన జీవిత ప్రయాణంలో 47 ఏళ్ళ రాజకీయ ప్రస్థానంలో రాష్ట్ర అభివృద్ధికి, భావితరాల బంగారు భవిష్యత్ కోసం శ్రమిస్తున్న నిరంతర శ్రామికుడు అన్న కొటేషన్ తో దీనిని తయారు చేశారు. అలాగే చంద్రబాబు రాష్ట్ర ప్రజల కోసం చేపట్టిన వినూత్న కార్యక్రమాల పేర్లను ఇందులో రాశారు. సీఎం చంద్రబాబు చేపట్టిన ప్రతి పథకం ఒక సంచలనమని ఆయన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి, రాష్ట్రాభివృద్ధికి ఎంతో పరితపించారన్నారు. ఆదివారం రోజు ఆయన జన్మదిన వేడుకల్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఓంకార్ రెడ్డి, వడ్డే వెంకటేష్, ఈడిగా నాగభూషణం, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పిల్లలు, గర్భిణీలకు ప్రమాదం







**వాటిని శాస్త్రీయంగా రీసైక్లింగ్ చేయడం ముఖ్యం**

**స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్**

**నగరంలో ఇ-వ్యర్థాలపై ర్యాలీ, ప్రతిజ్ఞ**

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, ఏప్రిల్ 19 :** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో గలిఇళ్లు, కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ పేర్కొన్నారు. పేర్కొన్నారు.మూడో శనివారం సందర్భంగా, జిల్లా పంచాయతీరాజ్ శాఖ మరియు నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో ఇ-వ్యర్థాలపై నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నుండి వై జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీలో వారు విద్యార్థులు, మహిళలతో కలసి పాల్గొన్నారు. అనంతరం వై జంక్షన్ వద్ద ఒక నిమిషం విద్యార్థులు, మహిళలతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 2022 నాటికి 8 కోట్ల టన్నుల ఇ-వ్యర్థాలు వున్నట్టు ప్రపంచ ఆరోగ్యసంస్థ తన నివేదికలో వెల్లడించిందని, ఇందులో ఇరవై మిలియన్ టన్నులు మాత్రమే రీసైక్లింగ్ జరుగుతున్నట్టు పేర్కొందని తెలిపారు. మిగిలిన ఇ-వ్యర్థాలన్నీ అశాస్త్రీయ విధానంలోనే తొలగించడం జరుగుతోందని, ఇది మానవాళి మనుగడకే ప్రమాదకరమన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు తమ దేశాల్లో ఉత్పత్తి అయిన ఇ-వ్యర్థాలను అభివృద్ధి చెందుతున్న దేశాల్లోకి ఓడల ద్వారా పంపిస్తున్నాయని ఇది ఎంతో ఆందోళనకరమన్నారు. ప్రజలు తమ ఇళ్లలోని పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను నగర పాలకసంస్థ ఏర్పాటు చేసిన ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు. ఇ-వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగిస్తే వాటి నుంచి ఎంతో విలువైన బంగారం, వెండి, ప్లాటినం వంటి లోహాలను వెలికితీయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉన్నత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి గోశాలలో గోవుల గడ్డిని గత పాలకులు వదలలేదు

**: టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు**





**అంకుశం న్యూస్ తిరుమల ఏప్రిల్ 19:** టిటిడి గోశాలలో గోవులకు పెట్టే గడ్డిని కూడా గత పాలకులు వదలలేదని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడారు. టిటిడి గోశాలలో ఆల్ ఇండియా గోసంరక్షణ సంస్థ ప్రధాన కార్యదర్శి, టిటిడి గోసంరక్షణ పూర్వ సభ్యులు కోటి శ్రీధర్ , టిటిడి బోర్డు సభ్యులు, మీడియాతో కలిసి ఛైర్మన్ శనివారం పరిశీలించారు. ప్రస్తుతం గోవులకు అందుతున్న దాణా, త్రాగునీరు, పరిశుభ్రత, అవసరమైన వైద్యం జరుగుతుందా తదితర అంశాలను గోశాల ఇంఛార్జి డైరెక్టర్ శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. గోశాలలో గోవులు, పేయ దూడలు ఉంటున్న షెడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

టిటిడి గోశాలపై కోర్టుల్లో పిల్స్ దాఖలు చేస్తామని కొంత మంది ఫోన్ లు చేస్తున్నారని, వారిని ఒకటే కోరుతున్నా, గత ఐదేళ్ల పాలనలో టిటిడిలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తే వారికి పూర్తి సహకారం అందిస్తామని ఛైర్మన్ చెప్పారు . గతంలో పింక్ డైమండ్ మీద కోర్టులో కేసు వేశారని, ఆ కేసు ఏమైందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక టిటిడిలో ఎలాంటి అవినీతి జరుగలేదని తాను హామీ ఇస్తున్నానని చెప్పారు.

టిటిడిలో గత 10 నెలల్లో ఏమి జరుగకపోయినా ఏదో జరిగిపోతున్నట్లు కొంత మంది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్న గ్లోబల్ ప్రచారం, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం సరికాదని సూచించారు. 2023-24 ఏడాదిలో అప్పట్లో టిటిడి గోసంరక్షణ సలహాదారు కోటి శ్రీధర్ చెప్పిన మాటలను చూస్తుంటే , టిటిడి గోశాలలో జరిగిన అవకతవకలపై మాకు తెలిసింది కొంతే, ఇంకా చాలా ఉందని చెప్పారు. టిటిడి గోశాల గోవులను కూడా ఒంగోలులో అమ్ముకున్నట్లు తెలుస్తోందన్నారు.

గతంలో టిటిడి గోశాల సంచాలకులుగా పనిచేసిన డా. హరినాథ్ రెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్ లాగా భావించి భారీ అవకతవకలకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. ఎవరిని గోశాలలోకి రానివ్వకుండా హరినాథ్ రెడ్డి నియంతృత్వంగా వ్యవహరించారన్నారు. వైద్యులను, ఇతరులను గోశాలకు రానివ్వకుండా వేధించారణే ఆరోపణలు ఉన్నాయన్నారు. టిటిడిలో జరిగిన పలు అవకతవకలపై అవసరమైతే ఏసీబీ విచారణ కోరుతామని ఛైర్మన్ మాట్లాడారు. ఈ సందర్భంగా టిటిడి బోర్డు సభ్యులు జి. భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, టిటిడి గోశాలలో గోవుల సహజ మరణాలపై అసత్య ప్రచారం చేసి, టిటిడి ప్రతిష్టతను పలుచన చేస్తున్న టిటిడి పూర్వ ఛైర్మన్ బి కరుణాకర్ రెడ్డి పై పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టామని, వాటికి సంబంధించిన పూర్తి వివరాలు తమ దగ్గర ఉన్నాయన్నారు. చట్టాలనుండి తప్పించుకోలేరని మాట్లాడారు. టిటిడి గోశాలలో గత పాలకుల పాలనలో ఉన్న పూర్వ సంచాలకులు డాక్టర్ శ్రీ హరినాథ్ రెడ్డి పలు అక్రమాలకు పాల్పడ్డారని గతంలో గోశాల సంరక్షణ సభ్యులుగా పనిచేసిన శ్రీ కోటి శ్రీధర్ ఆరోపించారు. మందులు, గడ్డి, ఇతర రాష్ట్రాల నుండి గోవుల కొనుగోలులో భారీగా అవకతవకలు, గోవులు ప్రసవం అయ్యాక గోవులు ఏమయ్యాయో పూర్తి స్థాయిలో లెక్కలు లేవని ఆయన ఆరోపించారు. టిటిడి గోశాలను వివాదం చేయవద్దని ఆయన కోరారు.

ఈ సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్ రెడ్డి, శాంతా రామ్, నరేష్ కుమార్, ఆల్ ఇండియా గోసంరక్షణ జనరల్ సెక్రటరీ కోటి శ్రీధర్ పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జి గీత వాణికి ఘనంగా వీడ్కోలు.




**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 19:** కోర్టులోని సీనియర్ సివిల్ జడ్జి గీతా వాణి కు బదిలీ అయిన సందర్భంగా, వారికి బార్ అసోసియేషన్, సీనియర్, జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కమిటీ వారు, ఇతర న్యాయవాదులు మాట్లాడుతూ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కు బదిలీ తప్పనిసరిగా ఉంటుందని, ఆ బదిలీ సందర్భంగా గతంలో చేసిన సేవలు గుర్తిండి పోతాయని తెలిపారు. గీతావాణి బదిలీ ఒకరకంగా ఇబ్బందికరంగా ఉన్నా కూడా, తప్పని పరిస్థితుల్లో ఈ బదిలీలు ఉంటాయని తెలిపారు. అనంతరం మహిళా న్యాయవాదులు గీత వాణి ను ఘనంగా సత్కరించారు. సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి మాట్లాడుతూ తనవంతుగా ధర్మవరం కోర్టులో విధులు నిర్వర్తించడం జరిగిందని, నాకు అన్ని రకాలుగా న్యాయవాదులు, సిబ్బంది సహాయ సహకారాలు అందించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపూల్ జూనియర్ సివిల్ జడ్జ్ రమ్య సాయి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కరీం, జనరల్ సెక్రెటరీ డిఎల్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులు నూర్ మొహమ్మద్, సహకార్య దర్శి వైద్యం బాలసుందరి,మహిళా న్యాయవాది జూకూరు సుమలత, కోశాధికారి అబ్దుల్లా, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో రసాభాస

**ఆక్రమణ కారణంగా గతం లో పడగొట్టిన గోడను మరలా నిర్మిస్తారా**

**గవర్నమెంట్ మారితే గోడ కట్టేస్తారా ?**

**అధికారుల తీరుపై కౌన్సిల్ సమావేశం లో ఎమ్మెల్సీ తోట ఆగ్రహం**





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** మండపేట సప్తగిరి థియేటర్ ఎదురుగా ఒకప్పుడు మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించారన్న కారణంతో అధికారులు గోడ పడగొడితే ప్రస్తుతం మరలా ఆ గోడను అక్కడ నిర్మిస్తున్నారని, ఇంత జరుగుతున్నా అధికారులు ఏం చేస్తున్నారని రాష్ట్ర శాసన మండలి సభ్యులు తోట త్రిమూర్తులు మండిపడ్డారు. మండపేట మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మున్సిపల్ చైర్మన్ పతివాడ రాణి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. సాధారణంగా ఎమ్మెల్యే వేగుళ్ల మున్సిపల్ స్థలాన్ని అంగుళం కూడా వేరొకరికి దారాదత్తం చేసేందుకు ఇష్టపడరని, అలాంటప్పుడు అధికారులు మాత్రం ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రశ్నించారు. వెంటనే అక్కడ సర్వే నిర్వహించి అక్రమంగా కట్టిన గోడ ను తొలగించాలని ఆదేశించారు. అంతకు ముందు గత కౌన్సిల్ లో అనుకున్న విధంగా శానిటేషన్ పర్యవేక్షణ కమిటీ ను ఏర్పాటు చేద్దామని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. పలానా పార్టీ అని కాకుండా ఎవరు స్వచ్ఛందంగా ముందుకు వస్తే వారికి కమిటీలో చోటు కల్పిద్దామని చెప్పారు. మందపల్లి రవి కుమార్, పిల్లి గణేశ్వరరావు, వేగుళ్ల నారయ్య బాబు, చుండ్రు చిన సుబ్బారావు, కొవ్వాడ బేబీ అప్పన్న బాబులను కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు. ఇకపై మున్సిపల్ పారిశుధ్య నిర్వహణపై వీరు దృష్టి సారించాలని ఛైర్మన్ రాణి కోరారు. మండపేట బస్టాండ్ లో పోస్టర్ లు ఇష్టారాజ్యంగా అంటిస్తున్నారని, కేపీ రోడ్డు మార్జిన్ లలో పెయింట్ లు వేయాలని, మున్సిపల్ కార్యాలయాలకు సూర్య ఘర్ సోలార్ విద్యుత్ ను వినియోగించాలని 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాథం కోరారు. దీనిపై చర్యలు తీసుకుంటామని కమీషనర్ టీవీ రంగారావు తెలిపారు. సోలార్ విద్యుత్ ను తానువినియోగిస్తున్నానని, దీని ద్వారా మంచి ఫలితాలే ఉన్నాయని ఎమ్మెల్యే వేగుళ్ల తెలిపారు. వాటర్ వర్క్, మున్సిపల్ కార్యాలయం వంటి చోట్ల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని కమీషనర్ కు సూచించారు. అదే విధంగా టిడ్కో వద్ద మోటార్ సైకిల్ షెడ్ లు ఏర్పాటు పైనా దృష్టి సారించాలని కమీషనర్ కు ఎమ్మెల్యే సూచించారు. దీనిపై ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. దాదాపు గా అందరి ఇళ్లలోనూ ఏసీ లు ఉన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యుత్ సరఫరా కూడా ప్రభుత్వాలకు గుదిబండ గా మారిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సోలార్ విద్యుత్ పై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఒకప్పుడు దేశ ప్రధాని మరుగుదొడ్ల కోసం మాట్లాడితే ప్రధాని స్థాయి వ్యక్తి కి ఈ విషయాలు ఏమిటి అనుకునే వాడినని, అయితే ఆ తరువాత ఫలితాలు చూసిన అనంతరం అలా అనుకున్నందుకు సిగ్గు పడ్డానన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లకు దాదాపు ఉచితంగానే సోలార్ సిస్టమ్ విద్యుత్ ను ఏర్పాటు చేసే పరిస్థితి ఉందని, అదే విధంగా బీసీ లకు సబ్సిడీ పై వీటిని అందిస్తారని, దీనిపై సమగ్ర వివరాలతో ప్రత్యేకంగా ప్రజల్లోకి తీసుకువెళదామని తెలిపారు. దీనిపై తగు చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన బ్రాందీ షాప్ ను అక్కడ నుండి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కోరారు. ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ గతం లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 2000 కిలో మీటర్ల పాదయాత్ర పూర్తయిన సందర్భంగా మండపేట కరాచీ సెంటర్ లో పైలాన్ ను ఏర్పాటు చేయగా కొన్ని విగ్రహాలు ఏర్పాటు సందర్భంగా దానిని అక్కడ నుండి తొలగించారని, అయితే దాని గౌరవానికి భంగం వాటిల్లకుండా తిరిగి దానిని ఏర్పాటు చేయాలని కమీషనర్ కు సూచించారు. దీనిపై పిల్లి శ్రీనివాస్ అక్కడ ప్రహరీ గోడ కట్టి టైల్స్ వేయించాలని కోరగా ఎమ్మెల్యే వేగుళ్ల ఆయనపై మండిపడ్డారు. రెచ్చగొట్టే ధోరణి మానుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఆ రాయి కనిపించకుండా గోడ నిర్మించాలా అని ప్రశ్నించారు.

## అప్రమత్తతతో వ్యవహరిస్తే ఎంతటి ప్రమాదాన్నైనా నివారించవచ్చు




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** అప్రమత్తత తో వ్యవహరించడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు అని అనపర్తి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.రామగుర్రెడ్డి అన్నారు. అనపర్తి ఏరియా హాస్పిటల్ లో అగ్నిమాపక వారోత్సవాల్లో బాగంగా తీసుకోవలసిన జాగ్రత్తలుపై అవగాహన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఫైర్ స్టేషన్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా అగ్ని ప్రమాదాలు సంబవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్స్ కి, సిబ్బందికి, ఇతర రోగులకు వారి సహాయకులకు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా చేయాలో వివరంగా తెలియజేసి ప్రాక్టికల్ గా కూడా వారికి డిమో నిర్వహించారు. అగ్నిమాపక శాఖ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.రామగుర్రెడ్డి,అనపర్తి ఫైర్ స్టేషన్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, శ్రీహరి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ తరుణ్, నర్సింగ్ సూపరింటెండెంట్ సరోజిని, ఉషారాణి, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** బిక్కవోలు మండలం పందలపాకలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతలు, అక్షర అభ్యాసం సందర్బంగా చిన్నారులకు పుస్తకాలు అందచేసి తరువాత స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల, పందలపాక గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు, మహిళలు పాల్గోన్నారు.